ప్రజాశక్తి

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

తొలి రోజు మందకొడిగా..

- నర్సరావుపేట లోక్‌సభకు శ్రీకృష్ణదేవరాయలు, అసెంబ్లీకి అరవిందబాబు నామినేషన్లు
- మంగళగిరి, మాచర్లలో టిడిపి అభ్యర్థుల తరుపున అనుచరుల దాఖలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి/పల్నాడుజిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. తొలిరోజు నామినేషన్ల దాఖలు మందగనంగా సాగింది. నర్సరావుపేట పార్లమెంటు పరిధిలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు, లోక్‌సభకు మొత్తం 12 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు నామినేషన్లు వేశారు. నర్సరావుపేట అసెంబ్లీ నంచి టిడిపి అభ్యర్థిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాత్రమే నామినేషన్లు వేశారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో మొత్తం 19 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం నుంచి నామినేషన్లు ఊపందుకుంటాయని భావిస్తున్నారు. మంగళగిరిలో 10 మంది అభ్యర్థులు 14 నామినేషన్లు దాఖలు చేశారు. గుంటూరు పార్లమెంటు నుంచి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి అంబటి చలమయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా డి.రత్నం, ఎ.గాయత్రి, ఎ.శ్రీకృష్ణ, షేక్ అస్లాం అక్తర్ నామినేసన్ దాఖలు చేశారు. మంగళగిరిలో టిడిపి అభ్యర్థి నారా లోకేష్ తరుఫున జనసేన, టిడిపి నాయకులు నామినేషన్ పత్రాలు అందచేశారు. పల్నాడు జిల్లా నర్సరావుపేట అసెంబ్లీకి టిడిపి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు నామినేషన్లు దాఖలు చేశారు. మాచర్ల నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి తరుపున కూటమి నాయకులు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జాతీయ జనసేన పార్టీ తరఫున నరసరావుపేట, సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థులుగా దళిత సంఘాల నేతలు డాక్టర్ గోదా రమేష్ కుమార్ నరసరావుపేటలో, గోదా వెంకటరమణ సత్తెనపల్లిలో నామినేషన్ దాఖలు చేశారు. నవతరం పార్టీ తరఫున చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థిగా రావు సుబ్రహ్మణ్యం, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థులుగా గడ్డం రమణ (వినుకొండ) జంగా మల్లికార్జునరావు (పెదకూరపాడు), రంగశెట్టి నాగేశ్వరరావు (సత్తెనపల్లి), ఎర్రమోతు మొద్దు ప్రసాదరావు (గురజాల), పెదకూరపాడు గురజాల స్వతంత్ర అభ్యర్థులుగా గౌడు కట్ల అంకమ్మరావు కనకం శ్రీనివాస రావు దాఖలు చేశారు. తాడికొండ నుంచి పిరమిడ్ పార్టీనుంచి తాళ్లూరి నాగరాజు, మంగళగిరి నుంచి నవతరం పార్టీ నుంచి రావు సుబ్రహ్మణ్యం, నవరంగ్ పార్టీ తరుఫున షేక్ జలీల్, ఇండిపెండెంట్‌గా దానబోయిన వెంకట శివాజి, బిక్షయ్య బండ్ల, నైనాల లావణ్య, జంజనం పద్మ, జైభీమ్ పార్టీ నుంచి జడశ్రావణ్‌కుమార్, తెలుగు రాజ్యాధికార సమితి నుంచి జంజనం కోటేశ్వ రరావు, భారత్ చైతన్య యువజన పార్టీ నుంచి రామచంద్ర బోడే నామినేషన్లు వేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి భారత్ చైతన్య యువజన పార్టీ సంకురు స్తోత్రరాణి, గుంటూరు పశ్చిమ నుంచి పిరమిడ్‌పార్టీ అభ్యర్థి కె.సురేష్, గుంటూరు తూర్పు నుంచి పిరమిడ్ పార్టీనుంచి కాజా వెంకట రాఘవేంద్ర సంజీవరావు నామినేషన్ దాఖలు చేశారు. పొన్నూరు, తెనాలి నియోజకవర్గాల నుంచి నామినేషన్లు ఎవ్వరూ వేయలేదు.

నరసరావుపేట ఎంపీ స్థానానికి ఎన్‌డిఎ కూటమి తరుపున నామినేషన్ దాఖలు చేస్తున్న టిడిపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు

నేడు రోశయ్య, ఫాతిమా, శ్రావణ్ నామినేషన్లు

గుంటూరు లోక్‌సభకు వైసిపి అభ్యర్థి కిలారు రోశయ్య, గుంటూరు తూర్పు వైసిపి అభ్యర్థి నూరిఫాతిమా, తాడికొండ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

నాదెండ్లలో గ్రామస్తులతో మాట్లాడుతున్న పల్నాడు ఎస్‌పి బిందుమాధవ్

పల్నాడులో పెరిగిన దాడులు

పోలీసులకు శిరోభారంగా ఎన్నికల నేరాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లాలో ఎన్నికల కేసులు పెరుగుతున్నాయి. టిడిపి నాయకులు, కార్యకర్తలపై అధికార పార్టీ దూకుడుగా ప్రవర్తిస్తోందని పలుచోట్ల దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని పోలీసు అధికారులకు పెద్ద సంఖ్యలో ఫిర్యాదు అందుతున్నాయి. ఎన్నికల సమయం కావడంతో అధికారులు కూడా గతంలో మాదిరిగా రాజకీయ వత్తిడికి తలవొగ్గకుండా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేస్తున్నారు. కొన్ని కేసుల్లో ఇప్పటికే నిందితులను అరెస్టు చేశామని, బెయిబుల్ కేసుల్లో 41ఎ కింద నోటీసులు ఇచ్చి బైండోవర్ చేస్తున్నామని, మిగతా కేసుల్లో నిందితులను అరెస్టుకు ప్రయత్నిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. పల్నాడు జిల్లాలో శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమస్య తలెత్తినా పోలీసు వారు వెంటనే స్పందిస్తున్నట్టు జిల్లా ఎస్‌పి జి. బిందుమాధవ్ చెప్పారు.

మాచర్ల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అనుచరులు ప్రచారం చేస్తుండగా వైసిపి నేతలు దాడి చేశారు. టిడిపి నాయకులు జలీల్‌ఖాన్ ఇచ్చిన ఫిర్యాదుపై ఆరుగురు వైసిపి కార్యకర్తలను అదుపులోకి తీసుకుని బైండోవర్ చేశారు. నర్సరావుపేట లోక్‌సభ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు ప్రచార వాహనాన్ని ధ్వంసం చేసి, 'ఇది మా అడ్డ ఇక్కడకు ఎవడు పంపించాడు రా నిన్ను' అంటూ వాహన డ్రైవర్‌పై దాడి కేసులో కూడా నిందితులపై కేసు నమోదు చేసి బైండోవర్ చేశారు. గత నెల 17న మాచర్లలో టిడిపి నాయకుడి కారును వైసిపి నాయకులు తగలబెట్టారు. ఈ కేసులోకూడా నిందితులను బైండోవర్ చేశారు. క్రోసూరులో చంద్రబాబు ప్రజాగళం సభ జరిగిన మరుసటి రోజే తేదేపా కార్యాలయాన్ని దుండగులు తగుల పెట్టిన కేసు 2లో

కూలిన హాస్టల్ గోడ

మాచర్లలో విద్యార్థినులకు తప్పిన భారీ ముప్పు 2 లో

ప్లాన్ మంజూరుకు లంచం

ఏసీబీకి పట్టుబడ్డ సిఆర్‌డిఎ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక చెంచుపేట అమరావతి ప్లాట్స్ లోని సీఆర్డీఏ కార్యాలయంలో గురువారం ఏసీబీ దాడులు నిర్వహించింది. సీఆర్డీఏ ప్లాన్ అప్రూవల్ కోసం టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ఎల్.చంద్రశేఖరరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రాజేంద్ర సాయినాథ్ రూ.30వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వడ్లమూడికి చెందిన రత్నబాబు, తన సోదరుడుకు 2లో

ఏసీబీకి పట్టుబడిన చంద్రశేఖరరావు రాజేంద్ర సాయినాథ్

నరసరావుపేటలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ శ్రీనివాసరెడ్డి భార్య డాక్టర్ సుస్మిత

డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతుల ప్రచారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సంక్షేమ వైసిపి ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆయన భార్య డాక్టర్ సుస్మిత కోరారు. నరసరావుపేట మండలంలోని బసికాపురంలో శ్రీనివాసరెడ్డి, నరసరావుపేట పట్టణంలోని 25వ వార్డులో డాక్టర్ సుస్మిత గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపారులను, వృద్ధులను మహిళలను పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.

బ్రహ్మనాయుడు కుటుంబం ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం వెంకటరెడ్డిపురం, జయంతిరాంపురం గ్రామాల్లో గురువారం బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వైసిపి పాలనలో వినుకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజాదరణ చూస్తుంటే రానున్న ఎన్నికల్లో తాము భారీ మెజార్టీతో విజయం సాధించడం తథ్యమన్నారు.

వినుకొండ పట్టణంలోని 31వ వార్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు కుమార్తె మణి కుమారి, అల్లుడు గంగాధర్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని, వైసిపి ప్రభుత్వ సంక్షేమం కొనసాగాలంటే బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలన్నారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్‌కు ఓటేయాలని కోరారు.

రాష్ట్రానికి పూర్వవైభవమే లక్ష్యం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వైసిపి రౌడీ సంస్కృతిని తరిమికొట్టి. ఆంధ్ర రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నదే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులుతో కలిసి కన్నా లక్ష్మీనారాయణ గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ, బీసీలు దళితులని మోసం చేసిన ఘనత జగన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు.

బిజెపిని నిలువరించాలి

ఇండియా వేదిక తరుపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపిద్దాం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆర్‌ఎస్‌ఎస్ భావజాతంలో మనువాద రాజ్యాంగాన్ని తేబూనుకున్న కేంద్రంలోని బిజెపిని మరోసారి గద్దెనెక్కకుండా నిలువరించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అన్నారు. చిలకలూరిపేటలో ఇండియా వేదిక తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం.రాధాకృష్ణ గెలుపు కోసం కృషి చేద్దామన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఇండియా వేదిక పార్టీల తొలి సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి అభ్యర్థి ఎం.రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. వై.రాధాకృష్ణ మాట్లాడుతూ బిజెపి పాలనలో ధరల పెరుగుదల, సిఎఎ, ఎన్‌ఆర్‌సి వంటి వాటికి వ్యతిరేకంగా అభ్యర్థి ఎం.రాధాకృష్ణతో కలిసి అనేక ఆందోళనలు చేశామని గుర్తు చేశారు. ఇటీవల బొప్పూడిలో జరిగిన ఎన్‌డిఎ కూటమి సభలో మాట్లాడిన మోడీ... రాష్ట్రానికి ఏం చేశారో చెప్పలేదని, ఏం చేస్తారో హామీ ఇవ్వలేదని విమర్శించారు. టిడిపి రాజకీయాల్లో నిలకడ లేదన్నారు. ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య బూతులు, రాళ్ల రాజకీయాలే నడుస్తున్నాయని, ప్రజల సమస్యలు మాట్లాడ్డం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజల పక్షాన నిలబడే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సిపిఐ ఏరియా కార్యదర్శి ఎన్.సుబ్బాయమ్మ, సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సలాం, బాజీ, విజయనిర్మల, బాబురావు, టి.ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు.

ఐక్యతా అభివాదం చేస్తున్న అభ్యర్థి ఎం.రాధాకృష్ణ, ఇండియా వేదిక పార్టీల నాయకులు

గోడ కూలడంతో భయంతో పెట్టెలు తీసుకుని హాస్టల్ బయటకు వచ్చిన విద్యార్థినులు

కూలిన హాస్టల్ గోడ

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక మండాది రహదారిలో ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఎదురు భాగంలోని పిట్టగోడ గురువారం ఆకస్మాత్తుగా కూలిపోయింది. గోడ కూలిన సమయంలో అక్కడ బాలికలు ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. వసతి గృహంలో ఎప్పుడు 100 మందికి పైగా విద్యార్థులుంటారు. 10వ తరగతి, ఇంటర్, కాలేజి పిల్లలు కొద్దిరోజుల క్రితం సెలవులకు ఇళ్లకు వెళ్లిపోగా, 6 నుండి 9వ తరగతి విద్యార్థినులే ప్రస్తుతం హాస్టల్‌లో ఉన్నారు. వారిలో ఎక్కువ మంది బడి నుండి హాస్టల్‌కు వస్తు మార్గమధ్యలో ఉన్నారు. ఉన్న కొద్దిమంది వసతిగృహం లోపల ఉన్నారు.

గోడలో, శ్లాబ్‌లో పూర్తిగా నాణ్యత లోపించి, లోపల ఇనుము అంతా తుప్పుపట్టి, పగుళ్లిచ్చింది. అధికారులు ముందే జాగ్రతలు తీసుకుంటే బాగుండేదని పలువురు వాపోతున్నారు. హాస్టల్ భవనం పాత భవనం కావటంతో వేరే భవనం కోసం ప్రతిపాదనలు పెట్టినట్లు అధికారులు వివరించారు. గోడ కూలిన తరువాత విద్యార్థినులు భయంతో వణికిపోయారు. గదుల్లోని తమ దుస్తులు, పెట్టేలను హాస్టల్ ఆవరణలోని చెట్ల క్రిందకు చేర్చుకున్నారు. ఈ రోజుతో పరీక్షలు పూర్తి కావటంతో విద్యార్థినులంతా ఇళ్లకు వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. విద్యార్థినులను తీసుకెళ్లేందుకు వచ్చిన తల్లితండ్రులు ఈ సంఘటన చూసి తమ పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా? అని ఆగ్రహానికి గురవుతున్నారు.

మాచర్లలో నేడు వైసిపి, టిడిపి అభ్యర్థుల నామినేషన్లు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల అసెంబ్లీకి జరిగే ఎన్నికలకు ప్రధాన పార్టీల అభ్యర్థులైన వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నామినేషన్లు దాఖలు చేసేందుకు శుక్రవారం 11 గంటల సమయానికి అనుమతి కోరినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఎవరు ముందు వస్తే వారి నామినేషన్లలను ముందుగా తీసుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. శాంతి భద్రతల దృష్ట్యా ఇరు పార్టీల అభ్యర్థులకు శుక్రవారం ర్యాలీలకు అనుమతి ఇవ్వటం లేదన్నారు. అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే అనుమతిస్తామన్నారు. ఆ తరువాత ఇరు పార్టీల అభ్యర్థులు వేర్వేరు రోజులలో ర్యాలీలకు అనుమతి కోరినట్లు తెలిపారు. ఈ రోజు తనిఖీలలో భాగంగా విజయపురిసౌత్ చెక్‌పోస్టు వద్ద రూ.2లక్షల నగదును సీజ్ చేశామన్నారు. ఇదిలా ఉండగా గురువారం ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు. టిడిపి అభ్యర్థ జూలకంటి బ్రహ్మానందరెడ్డిని ప్రతిపాదిస్తూ ఓర్సు క్రాంతికుమార్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.

పల్నాడులో పెరిగిన దాడులు

(మొదటి పేజీ తరువాయి)

దర్యాప్తులో ఉంది. వెల్దుర్తి మండలం కొత్త పుల్లారెడ్డి గూడెం లో ముడావత్ తులసి నాయక్ తలపై గొడ్డలితో దాడి చేసి ఆయన దుకాణం, ఆటో ధ్వంసం చేశారని ఫిర్యాదు అందింది.నిందితులను గుర్తించి కేసు నమోదు చేసి బైండోవర్ చేశారు. కారంపూడి మండలం కాకానివారిపాలెం ఎస్‌సి కాలనీలో కడియం నాగరాజుపై గొడ్డలితో దాడి చేసిన ఘటనలో కేసు నమోదైంది. నిందితులను గుర్తించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం ముందే దాడులు పెరిగితే రానున్న 25 రోజుల్లో ఎలాంటి ఘటనలు జరుగుతాయోనని అధికారులు కొంత ఆందోళనకు గురవుతున్నారు. పల్నాడు ఎస్‌పి రవిశంకర్‌రెడ్డిని మార్చి నూతన ఐపిఎస్ బిందుమాధవ్‌ను నియమించిన తరువాత ఎప్పటికప్పుడు ప్రజల నుంచి, పార్టీల నుంచి వచ్చే ఫిర్యాదులపై స్పందిస్తున్నారు.

స్వేచ్ఛగా ఓటేయండి : పల్నాడు ఎస్పీ బిందుమాదవ్

సార్వత్రిక ఎన్నికలు -2024 దష్ట్యా ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పల్నాడు జిల్లా జి.బిందుమాధవ్ అన్నారు. పల్నాడు జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక, సాధారణ అనే విధంగా విభజించామని, దానికి తగ్గట్టు బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. నాదెండ్ల మండలంలోని అమీన్ సాహెబ్ పాలెం, కనపర్రు, సాతులూరు, చందవరం, చిరుమామిళ్ల, నాదెండ్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ గురువారం సందర్శించి భద్రతా ఏర్పాట్లు గురించి పోలీసు అధికారులకు సూచించారు. స్థానికులతో మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఎవరూ ఉల్లంఘించొద్దన్నారు. ఎవరైనా నిబంధనలు మీరితే పోలీసులకు తెలపాలని సూచించారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాన్నారు.

ప్లాన్ మంజూరుకు లంచం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి జి ప్లస్ త్రీ బిల్డింగ్ నిర్మాణం నిమిత్తం సిఆర్‌డిఎ అప్రూవల్ కోసం కార్యాలయంలో సంప్రదించగా రూ.70 వేలు డిమాండ్ చేశారని, రూ.30 అతని నుంచి తీసుకుంటుండగా నిందితులను అదుపులోకి తీసుకున్నామని ఎసిబి గుంటూరు రేంజ్ డీఎస్పీ మహేంద్రనాథ్ తెలిపారు. దాడుల్లో డీఎస్పీలు సత్యానంద్, ప్రతాప్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శిగా బండ్ల శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మాచర్ల : టిడిపి మాచర్ల పట్టణ ప్రధాన కార్యదర్శిగా బండ్ల శ్రీనివాసరావును నియమించారు. ఈయన ప్రస్తుతం 15వ వార్డు ఇన్‌చార్జీగా ఉన్నారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. లావు శ్రీక్రిష్ణదేవరాయులు, జూలకంటి బ్రహ్మారెడ్డిలు విజయం కోసం కృషి చేస్తానని శ్రీనివాసరావు అన్నారు.

300 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం నందిగామ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీని చెక్ పోస్ట్ పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి పత్రాలూ లేకుండా బియ్యం తరలిస్తున్న లారీని బుధవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు పొన్నూరు నుండి మహారాష్ట్ర వెళుతున్న లారీని వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు పట్టుకున్నారు. బియ్యాన్ని లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గోతాలు మార్చి 30 కేజీల బస్తాలు 1000 ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సుమారు 300 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తునట్లు అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు . బియ్యం లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. బియ్యాన్ని నిర్ధారణ కోసం పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. సత్తెనపల్లి పౌరసరఫరాలశాఖ ఉప తహసిల్దార్ అరుణా రెడ్డి మాట్లాడుతూ బిల్లు లు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. రేషన్ బియ్యం నిర్ధారణ కోసం బియ్యం నమూనాలను ల్యాబ్ కు పంపిస్తామని చెప్పారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిష్పక్షపాతంగా, సజావుగా ఎన్నికలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలో గురువారం నుండి 25 వరకు సెలవు దినాలలో మినహా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థుల నుండి నామినేషన్‌ను స్వీకరిస్తారని పల్నాడు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి గురువారం విలేకర్లతో మాట్లాడారు. నామినేషన్ వేయదలచిన అభ్యర్థులు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. నామినేషన్ ప్రక్రియకు సంబంధించి పోలీసు శాఖను కూడా సమన్వయ పరచడం జరిగిందని దరఖాస్తు కేంద్రానికి 100 మీటర్ల దూరంలో పోలీసు బందోబస్తు బారికేడ్లు ఏర్పాటు సెంటర్లోకి నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఐదుగుర్ని మాత్రమే ఆర్ఓ ఆర్ చాంబర్లోకి అనుమతిస్తారని చెప్పారు. ఆర్‌ఓఆర్ కేంద్రంలో సిసి కెమెరాలు, వెబ్ కెమెరాలు పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసేవారు ఫామ్ 26లో అఫిడవిట్ ఇవ్వాల్సి ఉంటుందని, ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫామ్-ఎ, బి అదేవిధంగా సెక్యూరిటీ డిపాజిట్ లోక్‌సభ అభ్యర్థి రూ.25 వేలు, అసెంబ్లీ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50 శాతం రాయితో సెక్యూరిటీ డిపాజిట్, సామాజిక తరగతి ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. నామినేషన్ దాఖలు ఇతర ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఏమైనా సమాచారం కావాలంటే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్‌కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలన్నారు. 29 లోగా నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ దరఖాస్తు చేసిన వారు ఎన్నికల నియమావళి సూచించిన అన్ని పత్రాలు సమర్పించాలన్నారు. సి విజిల్ యాప్ సక్రమంగా పనిచేస్తుందని వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టుల వద్ద ఇప్పటివరకు నగదు వివిధ వస్తువులకు సంబంధించి రూ 1.75 కోట్లను సీజ్ చేసినట్లు తెలిపారు. పోలీసు శాఖను రెవెన్యూ శాఖను సమన్వయ పరిచి చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత పటిష్టంగా చేస్తున్నామన్నారు.

రాజకీయ పక్షపాతం చూపబోం.. : పల్నాడు ఎస్పీ

రాజకీయ అల్లర్లు, గ్రూపుల మధ్య ఘర్షణలు జరిగితే పోలీసులు తక్షణమే స్పందించి నిందితులపై కేసులు నమోదు చేస్తామని పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. ఏ పార్టీకి గానీ ఏ గ్రూపునకు గాని పోలీసు శాఖ పక్షపాతం చూపించబోదని చెప్పారు. ఇటీవల జిల్లాలో పలు రాజకీయ వివాదాల నేపథ్యంలో ఆయా ఘటనల్లోని అన్ని కేసుల్లోనూ నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వివాదాలకు కారణమైన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం, కేసుల్లో నోటీసులు ఇవ్వడం, రిమాండ్ చేసే కేసులలో రిమాండ్ చేసి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. పక్షపాతం లేని న్యాయబద్ధమైన పోలీసింగ్ జరుగుతుందని, వార్త పత్రికల్లో ఏమైనా ప్రచురించదలిస్తే ముందుగా దానికి సంబంధించి పోలీసు శాఖ వివరణ తీసుకోవాలని సూచించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల దొడ్ల డెయిరీలో సిబ్బందికి సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి ఎంవీ.సుబ్బారావు గురువారం అవగాహన కల్పించారు. పెద్దపెద్ద పరిశ్రమల్లో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఫైర్‌మన్ ఎం.మోహన్‌బాబు, కె.శ్రీనివాసరావు, రమణ నాయక్, నాగేశ్వరరావు, హోంగార్డ్ బాజీ, డ్రైవర్ ఆపరేటర్ సాగర్‌బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన గురువారం స్థానిక ఏనుగుపాలెం రోడ్డు వద్దగల శ్రీ దత్త హాస్పిటల్‌లో అవగాహన కల్పించారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు, సిబ్బందికి డెమో ద్వారా వివరించారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ఆందోళన, భయానికి గురికాకుండా మెలకువలు పాటించాలని చెప్పారు. సామాన్య ప్రజల సైతం ఎలా ప్రమాదం నుంచి తప్పించుకోవాలో నేర్పించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మాన్ ఎం.శ్రీనివాసరావు, డ్రైవరు ఆపరేటర్ ఎస్వీ రమణరెడ్డి, ఫైర్‌మాన్ ఎం.కోటేశ్వరరావు, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎస్కే మస్తాన్, పి.బాషఖాన్, హాస్పిటల్ డాక్టర్ జి.కృష్ణకాంత్, జి.జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE IV ADDL.DIST. JUDGE::GUNTUR
E.P.No: 958/2020 in O.S.No: 462/2020

Between:
Chennamsetty Sashi Kumar ....DHR
And
1)Challa Narayana Reddy (died),2) Challa Srinivasa Reddy & Another ....JDRs

To,
JDR No-2: Challa Srinivasa Reddy, S/o.Challa Narayana Reddy,
JDR No-3: Challa Vara Lakshmi, W/o.Late Challa Narayana Reddy, Both are R/o.15-1-215, 1 st lane, Nehru Nagar, Macherla Town, Guntur Dist. Presently Palnadu Dist.

ఈ నెంబరు E.P లో 2 & 3 జె.డి.ఆర్స్. అయిన మీకు ఆర్డరు 21 రూలు-34 నోటీసు నిమిత్తం పై కోర్టు వారి నుండి అనేకసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నందున మీ నోటీసును ఈ పేపరు పబ్లికేషన్ ద్వార తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 07-05-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వార గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోన వలయును.లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమందు తీర్మానించెదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-05-2024

ఎ.ఆర్.శ్రీనివాస మూర్తి,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్, గుంటూరు.

మీరే రథసారధులై గెలిపించండి : కిరణ్‌కుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మీరే రథసారధులుగా ఉండి తనను గెలిపించాలని వైసిపి ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్ అన్నారు. గురువారం గుంటూరు జెకెసి కాలేజ్ రోడ్డులోని విజయపురి కాలనీలో గల వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో యాదవ సామాజిక తరగతితో ఆయన గురువారం సమావేశమయ్యారు. బీసీలకు సిఎం ఎంతో ప్రాధాన్యమిచ్చారని, తన విజయానికి సహకరించాలని కోరారు. సమావేశంలో గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నాయకులు యనమల నాగార్జున యాదవ్, అంగిరేకుల ఆదిశేషు పాల్గొన్నారు.

భార్యపై అనుమానంతో దాడి

ప్రజాశక్తి - తాడికొండ

అనుమానంతో భార్యపై భర్త దాడి చేసిన ఘటన మండలంలోని మోతడక గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. సీఐ సిహెచ్ ప్రభాకరరావు వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం కష్ణారావు గ్రామానికి చెందిన బరోతూ దావ తన భార్య రూప తో కలసి తమ బంధువు ఇంటికి శుభకార్యానికి మొతడక చేరుకున్నారు ఈ క్రమంలో తన భార్య వేరొకరితో సన్నిహితంగా మాట్లాడడం చూసి పచ్చడి బండతో తలపై దాడి చేయడంతో తీవ్ర గాయలైయ్యాయి.గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం జిజిహెచ్ కు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రికార్డులు పరిశీలించిన డిఐ ఖాసిం

ఉర్దూ పాఠశాలను సందర్శించిన డిఐ ఖాసిం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లచెరువులోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను గురువారం ఉర్దూ డిఐ యండి.ఖాసిం సందర్శించారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వార్షిక పరీక్షల్లో సాధించిన మార్కులను ఈనెల 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో పొందుపరిచి, ప్రగతిపత్రాలను త్వరితగతిన రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ సూచన మేరకు తప్పనిసరిగా రోజుకు మూడుసార్లు వాటర్‌బెల్ ద్వారా విద్యార్థులు మంచినీరు తాగే విధంగా చూడాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.

వైఎస్‌ఆర్ సీపీ అభ్యర్థి లావణ్య ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

పట్నంలోని 29 వార్డులో గురువారం వైఎస్ఆర్సిపి మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి మురుగుడు లావణ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు శ్రావణ్ కుమార్ నామినేషన్

ప్రజాశక్తి - తుళ్లూరు

తాడికొండ అసెంబ్లీ స్థానానికి టిడిపి అభ్యర్థిగా తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం నామినేషన్ వేయనున్నారు. ఉదయం 8.30గంటలకు తాడికొండ అడ్డరోడ్డు దగ్గర నుంచి టిడిపి,బిజెపి,జనసేన నాయకులు,కార్యకర్తలతో కలిసి తాడికొండలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసేందుకు సమాయత్త మవుతున్నారు. వైసిపి తరపున మేకతోటి సుచరిత ఈ నెల 22 న నామినేషన్ వేస్తారని ఆ పార్టీ నాయకులు తెలిపారు.

18 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని నడింపాలెం 1,2 , సచివాలయ పరిధిలోని 18 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధులలో తమను పాల్గొనవద్దని తెలపడంతో రాజీనామా చేసి ఎన్నికల విధులలో పాల్గొనటానికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు.

కోలాహలంగా శ్రీకృష్ణదేవరాయలు, అరవిందబాబు నామినేషన్లు

టిడిపి ర్యాలీలో అభివాదం చేస్తున్న అరవిందబాబు, శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నిల్లో నామినేషన్ల స్వీకరణ మొదలైన తొలిరోజే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి టిడిపి తరుపున ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణ దేవరాయలు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో ఉదయం 11.20 గంటలకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అయిన ఎల్.శివశంకర్‌కు శ్రీకృష్ణదేవరాయలు అందజేశారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా అరవిందబాబు

నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి అభ్యర్థిగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఆర్‌డిఒ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల అధికారి పి.సరోజినికి నామినేషన్ పత్రాలను అందచేశారు. అరవిందబాబును ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై టిడిపి సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మీరవాలి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా అరవిందబాబు మాట్లాడుతూ కుటమి నాయకులు, కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేస్తారన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని, బిజెపి నాయకులు ఆర్.రామకృష్ణ, టిడిపి నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, కపిలవాయి విజయ్ కుమార్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మన్నవ మోహన్‌కృష్ణ, వేల్పుల సింహాద్రి యాదవ్, షేక్ మీరావలి, కొట్ట కిరణ్, న్యాయవాదులు చంద్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

దాదాపు నాలుగు గంటలపాటు భారీ ర్యాలీ

శ్రీకృష్ణదేవరాయలు, అరవిందబాబు నామినేషన్ వేయడానికి నరసరావుపేటలోని మల్లమ్మ సెంటర్, శివుడు బొమ్మ సెంటర్, స్టేషన్ రోడ్ మీదుగా వేలాది మంది కార్యకర్తలు, అభిమానులతో కలిసి మేళతాళాలతో భారీ ర్యాలీగా ఆర్‌ఒ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పల్నాడు జిల్లాలోని టిడిపి నేతలు, అనుచరులతో పాటు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై మద్దతు ప్రకటించారు. ఉదయం 9 గంటల తర్వాత మొదలైన ర్యాలీ మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సాగింది. పలుచోట్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడగా పోలీసులు క్రమబద్ధీకరించారు.

జాతీయ జనసేన పార్టీ తరుపున గోదా రమేష్ కుమార్

జాతీయ జనసేన పార్టీ నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా దళిత సంఘాల నాయకుడు గోదా రమేష్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పత్రాలను రిటర్నింగ్ అధికారి పి.సరోజినీకి అందజేశారు. అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ తనను గెలిపిస్తే నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. తొలుత నరసరావుపేటలోని జాతీయ జనసేన పార్టీ కార్యాలయం నుండి రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం వరకు ప్రదర్శనగా వచ్చారు.

పల్నాడు జిల్లాలో తొలిరోజు పరిమితంగానే దాఖలు

తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో నామినేషన్లకు సంబంధించి తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి రంగిశెట్టి నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. సత్తెనపల్లి మండలం కట్టమూరుకు చెందిన నాగేశ్వరరావు 2019లో కూడా పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. మరో అభ్యర్థిగా జాతీయ జనసేన పార్టీ తరుపున నకరికల్లు మండల కేంద్రానికి చెందిన గోదా వెంకట రమణ నామినేషన్ దాఖలు చేశారు. వీరు తమ పత్రాలను సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణకు అందచేశారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట అసెంబ్లీ స్థానానికి నవతరం పార్టీ అభ్యర్థిగా రావు సుబ్రహ్మణ్యం పేరుతో రెండు సెట్ల నామినేషన్లను ఆయన భార్య రామ తులసి దాఖాలు చేశారు. పత్రాలను రిటర్నింగ్ అధికారి బి.నారదమునికి ఉదయం 11 గంటలకు అందించారు.

పెదకూరపాడులో రెండు నామినేషన్లు

ప్రజాశక్తి - పెదకూరపాడు

పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో శ్రీరాములు తెలిపారు. పిరమిడ్ పార్టీ తరఫున జె.మల్లికార్జునరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా గౌతకట్ల అంకమ్మరావు నామినేషన్లు దాఖాలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక కారంపూడి రోడ్ కరెంట్ ఆఫీస్ ఎదురు గల కాంప్లెక్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం గురువారం ప్రారంభమైంది. ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, ఇండియా వేదిక తరుపున నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అలెగ్జాండర్ సుధాకర్, వినుకొండ నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెన్నా శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి విధానాలు, ప్రధాని మోడీ ఒంటెద్దు పోకడ దేశానికి తీవ్ర నష్టం చేస్తోందన్నారు. బిజెపిని నిలువరిస్తేనే దేశానికి మంచిదని, ఈ ఎన్నికల్లో జనం ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఇండియా వేదిక బలపర్చిన, కాంగ్రెస్, వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చెన్నంశెట్టి మణి, అడపాల రత్తయ్య, మనోహర్, శివ, హరి వసంత్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లోఆదర్శ పాఠశాల 6 తరగతి ప్రవేశపరీక్ష హాల్‌టిక్కెట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలంలోని విప్పర్లరెడ్డిపాలెం ఆదర్శ పాఠశాల (ఏపీ మోడల్ స్కూల్)లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి 21వ తేదీన జరిగే పరీక్షకు హాల్ టికెట్లను www.apms. apcfss.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారని, విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని, పరీక్షకు హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టిక్కెట్‌పై ఫొటో తప్పనిసరిగా ఉండాలని, విద్యార్థులు అదనంగా 2 ఫొటోలు అందించాలని సూచించారు. 21 ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని, పరీక్షకు విద్యార్థులు నిర్దేశిత సమయానికి అరగంట ముందే పరీక్ష కేంద్రానికి హాజరవ్వాలని పేర్కొన్నారు. పరీక్ష మొదలైన తర్వాత వచ్చిన అభ్యర్థులను అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షను బ్లూ, బ్లాక్ ఇంకు పెన్నులతోనే రాయాల్సి ఉంటుందని తెలిపారు. తమ పాఠశాలలో 100 సీట్ల భర్తీకి 265 దరఖాస్తులు వచ్చాయని, పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రాధాన్యముంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల నందు సంప్రదించాలని సూచించారు.

వ్యవ పరిశీలకుల తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి వ్యయ పరిశీలకలుగా నియమితులైన సుమీత్ కుమార్, అసెంబ్లీ నియోజకవర్గం పల్నాడు జిల్లాకు సంబందించి గౌతమన్ గురువారం నరసరావుపేటలోని పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల వ్యయ పరిశీలకుల విభాగాన్ని, కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, మీడియా సెంటర్‌ను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయమే

మెజార్టీపై అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

ఈ ఎన్నికల్లో తన మెజార్జీ గత ఎన్నికల కంటే ఒక్క ఓటు తగ్గినా తనది నైతిక పరాజయంగా భావిస్తానని వైసిపి సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు ప్రకటించారు. ఈనెల 24న ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్న ఆయన గురువారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించే కార్యక్రమంలో భాగంగా భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైసిపి కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడారు. సత్తెనపల్లికి జగనన్న రావడంతో ప్రతిఒక్కరిలోనూ ఆత్మస్థైర్యం పెరిగిందని, తాజా బైక్ ర్యాలీకి తరలి వచ్చిన జనసందోహంతో తనలో మరింత ఉత్సాహాన్ని నింపిందని అన్నారు.

అవసరాల కోసం, అధికారం కోసం పార్టీలు మారిన వారికి.. పార్టీలు నమ్ముకున్న వారికి మధ్య జరుగుతున్న పోరుగా ఈ ఎన్నికలుంటాయన్నారు. తనపైన, నర్సరావుపేటలో ఎంపీ అభ్యర్థిగా అనీల్ కుమార్ యాదవ్ పైన పోటీ చేస్తున్న వారు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఈ బ్యాలెట్ పోరు విశ్వాసులకు, విశ్వాస ఘాతకులకు మధ్య జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి రిఫరెండంగా ఈ ఎన్నికల ఉంటుందన్నారు. 24న తన నామినేషన్ దాఖలుకు భారీగా తరలిరావాలని కోరారు.

జనసేనకు బొర్రా వెంకట అప్పారావు రాజీనామా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జనసేన పార్టీకి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొర్రా వెంకట అప్పారావు గురువారం రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, తన ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేస్తూ పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపించినట్లు అప్పారావు వెల్లడించారు. 2022 నవంబర్ 18న సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో జరిగిన కౌలురైతు భరోసా యాత్ర సభను నిర్వహించిన నేను పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరానని చెప్పారు. ఆనాటి నుండి నేటివరకు సత్తెనపల్లి నియోజకవర్గంలో పార్టీ పురోభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని అన్నారు. మంత్రి అంబటి రాంబాబు అవినీతిని వెలికితీశానన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు స్థానిక నాయకత్వాన్ని తమ ప్రతినిధిగా కోరుకుంటున్నారని, ఇదే విషయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. 20 రోజులుగా పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు ప్రయత్నిస్తున్నా అయిన అందుబాటులోకి రాలేదన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ ప్రజల ఆశయ సాధన కోసం, స్థానికుల కోసం పోరాటం చేయటం కోసం, స్థానిక నాయకత్వాన్ని బలపరచటం కోసం జనసేన పార్టీకి రాజీనామా చేసినట్లు రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. ఇప్పటి వరకూ తనకు సహకరించిన జనసేన శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు.

ఇండియా వేదిక పార్టీలు కాంగ్రెస్, సిపిఐ, ఇతర వామపక్ష ప్రజాతంత్ర శక్తులు బలపరుస్తున్న అభ్యర్థి

జొన్నా శివశంకరరావు 22న నామినేషన్

ర్యాలీ, బహిరంగ సభ జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి మంగళగిరి

22వ తేదీన మంగళగిరి నియోజకవర్గం నుండి ఇండియా బ్లాక్ వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్న శివశంకర్ నామినేషన్ వేస్తున్నట్లుగా, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా సిపిఐ నాయకులు జంగాల అజయ్ కుమార్ గెలిపించుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళగిరి సీపీఐ కార్యాలయంలో గురువారం సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్న శివశంకర్, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థిగా జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం రాత్రి ఇండియా బ్లాక్ వేదిక పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కే జీవన్ సాగర్ అధ్యక్ష వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ మతోన్మాదుల కోసం పనిచేస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ పాలనలో దేశం దివాలా తీసింది అని విమర్శించారు. 375 పార్లమెంటు సీట్లు బిజెపికి ఇస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని మోడీ మాటల్లో అర్ధమవుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చివేస్తే దేశంలో ప్రజాస్వామ్యం లౌకికతత్వం ఉండదని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి తొత్తులుగా ఉంటూ రాష్ట్రంలో బిజెపి బలపడటానికి కృషి చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పార్టీలను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఓడించాలని పిలుపునిచ్చారు. ఇండియా బ్లాక్ వేదిక తరపున పోటీ చేస్తున్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీలను రాష్ట్రంలో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ 22వ తేదీన సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్న శివశంకర్ నామినేషన్ వేస్తున్నట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా మంగళగిరి చిల్లపల్లి నాగేశ్వరరావు కళ్యాణ మండపంలో బహిరంగ సభ ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. సభలో సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగం శెట్టి ఈశ్వరరావు పాల్గొంటారని, ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఈ పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశంలో ఇండియా బ్లాక్ వేదిక కూటమిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లింగం శెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ దేశం కోసం అనేక ప్రాణాలు త్యాగం చేసిన పార్టీలు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. అలాంటి పార్టీలు నేడు ఉమ్మడిగా వేదికగా ఏర్పడి బిజెపి కూటమిని ఓడించడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఆమ్ ఆద్మీ పార్టీలు కార్యకర్తలు బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడానికి సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్న శివశంకరరావు మాట్లాడుతూ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి నాలుగుసార్లు కమ్యూనిస్టులు ఎమ్మెల్యేలుగా గెలిచారని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన కమ్యూనిస్టులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సలీం, సిపిఐ నియోజకవర్గ నాయకులు వై వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే కష్ణ చౌదరి, డి శామ్యూల్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఏ మురళీకష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల ప్రణాళికలను ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ఎన్నికల ప్రణాళికను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రచారంలో పాల్గొన్నా నాయకులు

డప్పుల దరువులు... మంగళ హారతులు

తాడేపల్లి సుందర్యనగర్‌లో ఇండియా వేదిక ఎమ్మెల్యే అభ్యర్థి శివశంకరరావు ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ ంలోని సుందర య్యనగర్‌లో గురువారం ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు తన ప్రచారాన్ని కొనసాగించారు. తనకు సుత్తి కొడవలి నక్షత్రం, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమా ర్‌కు కంకి కొడవలి గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. డప్పుల దరువులు... మంగళ హారతులు... కుంకుమ తిలకాలు దిద్ది ఎక్కడికక్కడ ప్రజలు స్వాగతించారు. సుందరయ్యనగర్ కట్ట ఎర్రబారినట్లు అయ్యింది. ఈ సందర్భంగా వివిధ కూడళ్లలో జరిగిన సమావేశాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించబోమని కేంద్రంతో రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు ప్రకటన చేయించగలవా అని ప్రశ్నించారు. ఒక్కపక్క విశాఖ ఉక్కుతో పాటు లాభాలు ఆర్జించే రైల్వేలతో సహా అన్నింటినీ ప్రైవేటీకరిస్తామని చెబుతున్న మోడీ ప్రభుత్వానికి ఎందుకు మద్దతు ఇస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి బిజెపి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా కావాలని చెప్పిన మోడీ మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని శంకుస్థాపనకు అమరావతి వచ్చి చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి ఇచ్చి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రాజధానికి లేకుండా చేసిన పాపం అటు బిజెపితో పాటు ఇటు వైసిపి, టిడిపి, జనసేన కూడా బాధ్యత వహించాలని చెప్పారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన రైతు ఉద్యమం సందర్భంగా మోడీ ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదన్నారు. హామీల అమలు కోసం నిరసన తెలియజేయడానికి బయల్దేరిన రైతులపై దాడులకు పాల్పడ్డారని మండిపడ్డారు. దీనికి రానున్న ఎన్నికల్లో బిజెపి దాని మిత్రులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి మోడీ పల్లకి మోయడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిటర్ బి.తులసీదాస్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, పి.మురళీకృష్ణ, జయరామ్, కె.గడ్డన్న, ఎస్.వెంకట్రావు, వై.నేతాజీ, బూరుగ వెంకటేశ్వర్లు, కొట్టె కరుణాకరరావు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, వేముల దుర్గారావు, డివి భాస్కరరెడ్డి, పి.గిరిజ, కె.ఉషారాణి, బి.రామారావు, ఎస్కె బాష, సిపిఐ నాయకులు చినతిరుపతయ్య, సుహాస్, టి.వెంకటయ్య, మానికొండ డాంగే, జాన్‌బాబు, కాంగ్రెస్ నాయకులు సామ్యేలు తదితరులు పాల్గొన్నారు. మణిపాల్ ఆసుపత్రి నుంచి ప్రారంభమైన ఇండియా వేదిక అభ్యర్థి శివశంకరరావు పాదయాత్ర రెండు కిలోమీటర్ల వరకు సాగింది. అక్కడ నుంచి మహానాడు, కృష్ణానది రోడ్డు తదితర ప్రాంతాల్లో ఓట్లు అభ్యర్థిస్తూ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ఆయా ప్రాంతాల్లో ప్రజల విశేష స్పందన లభించింది.

ప్రజాశక్తి - మంగళగిరి :రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మతోన్మాద కార్పొరేట్లను, దాని మిత్రులను ఓడించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. గురువారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి అధ్యక్ష వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండియా బ్లాక్ వేదిక తరపున సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, గుంటూరు పార్లమెంటుకు ఇండియా బ్లాక్ వేదిక తరపున సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ లను గెలిపించుకోవాలని కోరారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం లో కమ్యూనిస్టులు అనేక పోరాటాలు చేసి పేదలకు ఇళ్ల స్థలాల ఏర్పాటు చేసి అనేక కాలనీలో ఏర్పడ్డాయి అన్నారు. నియోజవర్గంలో 20,000 మందికి పైగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కావాలంటే సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ప్రజా ఉద్యమాలను పోలీసులు ద్వారా అణిచివేయడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఐదు సంవత్సరాలు కాలంలో పేద ప్రజలపై అనేక పన్నుల భారం వేశారని విమర్శించారు. అందువలన రానున్న ఎన్నికల్లో వైసీపీన, టిడిపి కూటమిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర సిపిఎం నాయకులు వి కష్ణయ్య, సిపిఎం మంగళగిరి నియోజకవర్గం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జె వీ రాఘవులు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, వై నేతాజీ, ఎన్ భవన్నారాయణ, ఈమని అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశం ఇటీవల చనిపోయిన కే కోటయ్య, షేక్ భాషిత్ భాషాలకు సంతాపం తెలియజేసింది.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ :పేదల ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పరిష్కరించేది ఎర్రజెండానే అని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఎం.టి.ఎం.సి పరిధిలోని మెల్లెంపూడి గ్రామంలో సిపిఎం నాయకులతో కలిసి, ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకర్, పార్లమెంట్ అభ్యర్థిగా జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు బి. ముత్యాలరావు, పల్లె కృష్ణ, కంచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు వక్తలు చెప్పారు. స్థానిక అరండల్ పేట ఒకటో లైన్ లో అంబేద్కర్ మినీ హాల్లో గురువారం రాత్రి రాష్ట్ర రజకజన సేవా సంఘం నాయకులు బొంతల వెంకటేశ్వర్లు 5 వర్ధంతి సభ జరిగింది. వెంకటేశ్వర్లు చిత్రపటం వద్ద నాయకులు నివాళి అర్పించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అధ్యక్ష వహించారు. జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర రజక జనసేవ సంఘం గౌరవ ప్రధాన కార్యదర్శి బొంతల వెంకటేశ్వర్లు చేసిన ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్రంలో రజకుల ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ న్యాయవాది వైకే మాట్లాడుతూ బొంతల వెంకటేశ్వర్లు పేద రజక సామాజిక తరగతిలో పుట్టి రజకులను చైతన్యం చేయడం కోసం తీవ్రంగా శ్రమించారన్నారు. బహుజన మహాసభ జాతీయ సెంట్రల్ కమిటీ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులు సమస్యలపై పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటం నడిపిన వెంకటేశ్వర్లు ఉద్యమ స్ఫూర్తి ఆదర్శవంతం అన్నారు. రాష్ట్ర రజకజన సేవా సంఘం కోశాధికారి గుంటూరు శివయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈమని ఉమామహేశ్వరరావు, రజక మహిళా నాయకురాలు మహిళా పెనుమాక రమాదేవి, జిల్లా నాయకులు వట్టికూటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజధానిగా అమరావతి ఉండాలని పెనుమాకలో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి :అమరావతి జేఏసీ సమన్వయ కమిటీ నాయకులు కళ్లం రాజశేఖం రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పెనుమాకలో రాష్ట్ర రాజధానిగా అమరావతి ఉండాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 12 రోజుల నుంచి ఏ పార్టీ అయితే అధికారంలోకి వస్తే అమరావతి రాజధాని నిలుస్తుందో భవిష్యత్తు బాగుంటుందో వాళ్లనే ఆలోచించుకోమని చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట రాజేంద్ర, చిలక బసవయ్య, తోట పార్థసారథి, ఆకుల ఉమామహేశ్వరరావు, స్వరాజ్ రావు, చలపతిరావు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో టిడిపి ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

టిడిపి గెలవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, ప్రజలను తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ యాత్రను గురువారం గుంటూరు 49వ డివిజన్ అమరావతి రోడ్డులోని "వేళాంగిణి నగర్" ఆర్చి వద్ద పశ్చిమ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ఏ.టి అగ్రహారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, తాడిశెట్టి మురళీ,తాళ్ళ వెంకటేష్,నిమ్మల శేషయ్య, మన్నవ మోహన కృష్ణ, సింహాద్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆమె భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణని మర్యాద పూర్వకముగా కలిశారు. గుంటూరు పట్నం బజార్ లోని "వాసవి కన్యకా పరమేశ్వరి"అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తన కార్యాలయానికి రాగా ఆమె స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించారు. ఆమెకు మంద కృష్ణమాదిగ మద్ధతుపలికారు. మాధవిని శాలువతో సన్మానించారు.

46 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - అచ్చంపేట

మండల కేంద్రమైన అచ్చంపేట పరిధిలోని సచివాలయం-1, 2 పరిధిలోగల 46 మంది వాలంటీర్లు గురువారం పంచాయతీ కార్యదర్శి ఎవి సుబ్బారావుకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ రెండు సచివాలయ పరిధిలో 59 వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో 46 మంది స్వచ్ఛందంగా వారి రాజీనామా పత్రాలను అందించటంతో ఎంపీడీవో కుసుమకుమారి సమాచారం ఇచ్చామని, వారి ఆదేశాల మేరకు రాజీనామా పత్రాలు తీసు కున్నామని పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు తెలిపారు.

34 మంది వాలంటీర్ల రాజీనామాలు ఆమోదం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది వాలంటీర్లు చేసిన రాజీనామాలను గురువారం ఆమోదించినట్లు ఎంపీడీవో శంకర్రావు తెలిపారు. ఇప్పటివరకు 49 మంది రాజీనామాలను అంగీకరించామన్నారు. మండలంలోని 11 గ్రామాల్లో మొత్తం 269 మంది వాలంటీర్లు ఉన్నారన్నారు.

టిడిపి నుండి వైసిపిలోకి చేరికలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం సర్పంచ్ పొనుగోటి నాసరరావు వైసిపి నాయకులు పొనుగోటి వెంకట్రావు, మాజీ సర్పంచ్ కొల్లి జగన్నాథరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. నరసరావుపేట - గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాల యంలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వీరికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

హింస, దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - రెంటచింతల

ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నించినా, హింస, దౌర్జన్యానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఎఆర్ అడిషనల్ ఎస్పీ రాజు హెచ్చరించారు. మండలంలోని మంచికల్లు, తుమ్మకోట, పాలువాయి, రెంటాల, మెట్టుగుడుపాడు, తదితర గ్రామాల్లో గురువారం పోలీసు కవాతు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానికులతో ఎఎస్పీ రాజు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైందని, ఎవరి ఓటు వారు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యం లక్షణం అని చెప్పారు. గొడవలకు వెళ్లకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తవడానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ గాంధీరెడ్డి, గురజాల డీఎస్పీ పల్లపు రాజు, సిఐ చిన్నమల్లయ్య, ఎస్ఐ కెవి నారాయణరెడ్డి, 40 మంది సిఐఎస్ఎఫ్, 60 మంది రిజర్వుడ్ పోలీసులు పాల్గొన్నారు.

చెరువును పూర్తిగా నింపాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

తాగునీటి కోసం నాగార్జునసాగర్ కుడికాల్వకు నీరు విడుదల చేసిన వెంటనే స్పందించి ఇంజన్లు, మోటార్ల ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను నింపేందుకు మున్సిపల్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ పేర్కొంది. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు మున్సిపల్ మేనేజర్ సాంబశివరావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ నుండి 20 మోటార్లతో చెరువును నింపుతున్నా తీవ్రమవుతున్న ఎండలకు ఆవిరయ్యే నీటి శాతం అధికంగా ఉండటంతో ఎక్కువ నీటిని నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. నింపాల్సిన దానిలో ఇప్పటికీ సగం కూడా నిండలేదని గుర్తు చేశారు. ఈ నీరు మళ్లీ సాగర్ జలాలు విడుదల చేసే వరకు అంటే జూలై, ఆగస్టు మాసాల వరకు పట్టణ అవసరాలకు సరిపోవని, ఈ నేపథ్యంలో చెరువును పూర్తిస్థాయిలో నింపటానికి మరో పది రోజులు సమయం పడుతుందని అన్నారు. నాగార్జునసాగర్ జలాల సరఫరాను మరో 10 రోజులు పొడిగించే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని మున్సిపల్ మేనేజర్ చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.శివదుర్గారావు, పి.ప్రభాకర్, ఎ.వెంకటనారాయణ, ఎ.వీరబ్రహ్మం, షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు : జెసి

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల అసెంబ్లీ నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా వివాదాలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు చేపట్టాలని పోలీసు అధికారులను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో గురజాల డిఎస్‌పి ఎ.పల్లపురాజు, మాచర్ల సిఐ పి.శరత్‌బాబుతో జెసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నామినేషన్ల సందర్భంగా ఊరేగింపులకు ఇచ్చే అనుమతులు, వివాదాలు తలెత్తకుండా, ముందుస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. శాంతి భద్రతలకు భంగం కలగుకుండా పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు.

హాస్టల్లో నాడు-నేడు పనులు ఎందుకు చేపట్టలేదు : టిడిపి

ప్రజాశక్తి - మాచర్ల

బాలికల ప్రభుత్వ వసతి గృహంలో నాడు-నేడు నిధులతో అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టలేదని ప్రభుత్వాన్ని టిడిపి నాయకులు వై.కేశవరెడ్డి, పట్టణ అధ్యక్షులు కె.దుర్గారావు ప్రశ్నించారు. శ్రీశైలం రహదారిలోని బాలికల వసతి గృహంలో గురువారం కూలిన గోడను వారు పరిశీలించారు. హాస్టల్లో ఏ గది ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితులున్నాయని అన్నారు. నాడు-నేడు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఈ పథకం పేరుతో వారి కార్యకర్తలకు నిధులను దోచిపెట్టిందని ఆరోపించారు. చేసిన నాసిరకం పనులకు రంగులు వేసి నాణ్యతాలోపాలను కప్పిపుచ్చుకుంటున్నట్లు విమర్శించారు. ఘటనకు కారకులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పిఎస్‌వికె చలివేంద్రంలో కొనసాగుతున్న మజ్జిగ పంపిణి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం (పిఎస్‌వికె) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రంలో మూడోరోజు కొనసాగింది. గురువారం కేంద్రాన్ని అవ్వారు రమేష్ కుమారుడు హరిచంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అవ్వారు రమేష్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు ప్రసాద్‌రావు ఈశ్వరమ్మ. అందజేశారు. కార్యక్రమంలో పిఎస్‌వికె కన్వీనర్ పి.సూర్యప్రకాశరావు, ఎ.వెంకట్ నారాయణ, ప్రజాసంఘాల నాయకులు జి.రజని, జి.ఉమశ్రీ, డి.విమల, పి.వీరేశం, టి.రాము, కె.నాగేశ్వరరావు, ఎ.సర్వేశ్వరరావు, యలమందరావు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మారెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

ఎన్‌డిఎ కూటమి తరుపున మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న టిడిపి అబ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పలుచోట్ల అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీకేకులను బ్రహ్మారెడ్డి కట్ చేశారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వినుకొండ



చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్రంలోని మహిళలకు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు భార్య లీలావతి అన్నారు. గురువారం వినుకొండ 16వ వార్డుకు చెందిన 35 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. వీరికి స్థానిక టిడిపి కార్యాలయంలో లీలావతి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశారని చెప్పారు. ఎన్‌డిఎ కూటమి గెలిస్తే వైసిపి ప్రభుత్వం కంటే రెట్టింపు సంక్షేమం, రెట్టింపు సాధికారిత లభిస్తుందని చెప్పారు.

నిప్పుల కుంపటిలా చిలకలూరిపేట

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎండల తీవ్రతతో చిలకలూరిపేట పట్టణం నిప్పుల కుంపటిలా మారింది. మరోవైపు వేడిగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీవల వరకూ 39-42 డిగ్రీలుండే ఉష్ణోగ్రత ప్రస్తుతం 44-45 డిగ్రీలుంటోంది. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు 11 గంటలకే బెంబేలెత్తి ఇళ్లకొచ్చేస్తున్నారు. ఎక్కడైనా చెట్టు కింద కొద్దిసేపు సేదదీరాలని చూసినా ఒక్క చెట్టూ కనిపించడం లేదు. విద్యుత్ తీగలకు అడ్డు వస్తున్నాయనే పేరుతో మూణ్ణెల్ల కిందట చెట్లను విద్యుత్ శాఖ కొట్టేయించింది.

ఎండల తీవ్రతను తట్టుకోలేక వృద్ధులు పిట్టల్లా రాలిపోతున్నారు. చిలకలూరిపేట పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో గత రెండు వారాల్లో సుమారు 20 మంది వరకు వృద్ధులు మృత్యువాత పడినట్లు తెలిసింది. అనారోగ్య సమస్యలున్న 55 ఏళ్లు పైబడిన వారూ ఉక్కపోతకు బలవుతున్నారు. ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే మేనెలలో అందునా రోహిణి కార్తెలో పరిస్థితి ఇంకెలా ఉంటుందోనని తలచుకుని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు తాగడానికి నీరులేక పశువులు నోరెళ్లబెడుతున్నాయి.

అయితే ఎండల నుండి ఉపశమనం పేరుతో సీతల పానియాలు తాగొద్దని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కొల్లా అమర్ అన్నారు. చల్లటి నీటిలో తడిపిన వస్త్రంతో పిల్లలు, వృద్ధుల శరీరాలను తరచూ తుడుస్తూ ఉండాలని సూచిస్తున్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాటి ముంజలు, సబ్జానీళ్లు, బార్లీ, రాగిజావ ఎక్కువగా తాగాలని చెబుతున్నారు. నీరు నింపిన పాత్రలను ఇంటి గోడలపై పెడితే పక్షులు తాగుతాయని, వాటి గురించి కొంచెం ఆలోచించాలని సూచించారు.

ఎండల తీవ్రత వల్ల ఖాళీగా ఉన్న వీధి

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శుక్రవారం 19 ఏప్రిల్ 2024

రాజుకుంటున్న సార్వత్రిక ఎన్నికల వేడి

- భారీ బల ప్రదర్శనతో నామినేషన్ దాఖలుకు సిద్ధమవుతున్న ప్రధాన పార్టీలు

- ఇప్పటికే ఖరారైన శివకుమార్, మనోహర్, సునీల్ సందీప్ అభ్యర్థిత్వాలు

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల వేడి రాజుకుంది. నామినేషన్ల ఘట్టం కూడా గురువారం ప్రారంభం కావటంతో నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెరిగింది. నామినేషన్ల దాఖలుకు ఈనెల 25 వరకూ గడువు ఉన్న నేపధ్యంలో అట్టహాసంగా నామినేషన్లు దాఖలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పెద్ద ఎత్తున జనసమీకరణతో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల కోలాహలం నడుమ నామినేషన్ దాఖలుకు సిద్ధమౌతున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల దాఖలుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. వైసిపి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నుంచి నాదెండ్ల మనోహర్, బిఎస్పీ నుంచి సునీల్ సందీప్ అభ్యర్థిత్వాలను ఆయా పార్టీలు ఇప్పటికే ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల పూర్తి వివరాలను పరిశీలిద్దాం.

వైసిపి అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్

అన్నాబత్తుని శివకుమార్‌ది రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం. ఆయన తండ్రి అన్నాబత్తుని సత్యనారాయణ తొలుత తెనాలి మున్సిపల్ చైర్మన్‌గా రాజకీయ ఆరంగేట్రం చేశారు. తదుపరి ఎన్టీఆర్ స్థాపించిన టిడిపిలో చేరి 1983, 1985లో వరుసగా రెండు సార్లు టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్టీఆర్ క్యాబినెట్‌లో పౌరసరఫరాల శాఖామంత్రిగా కూడా పనిచేశారు. అదే నేపధ్యంలో శివకుమార్ కూడా టిడిపి నుంచి రాజకీయ ఆరంగేట్రం చేశారు. ఆయన తెనాలి ఐతానగర్ నివాసి. 1969లో ఆగస్టు 15న జన్మించిన ఆయన తన సొంత విద్యాసంస్థ ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల నుంచి బిఎ(బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్) పూర్తి చేశారు. ఆయన 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు వైసిపిలో చేరారు. 2014లో వైసిపి నుంచి తెనాలి నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి సమీప ప్రత్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతిలో ఓడిపోయారు. తదుపరి 2019లో తిరిగి వైసిపి నుంచి శాసనసభ్యునిగా తన సమీప ప్రత్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పై గెలుపొందారు. అలాగే 2024లో కూడా ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ అధికారికంగా ధృవీకరించింది. ఆయనకు భార్య పుష్ప, ఇరువురు కుమారులు ఉన్నారు.

టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్

నాదెండ్ల మనోహర్‌ది కూడా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబమే. ఆయన తండ్రి నాదెండ్ల భాస్కరరావు రాజకీయాల్లో ఓ సంచలనం. ఎన్టీఆర్‌ను గద్దె దించి 1984 ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 16 వరకూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 11వ ముఖ్యమంత్రిగా 31 రోజులు పని చేశారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నాదెండ్ల మనోహర్ ఏప్రిల్ 6, 1964లో జన్మించారు. ప్రస్తుతం తెనాలి కొత్తపేటలో నివాసం. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని నిజాం కలాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసిన ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ పూర్తిచేశారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హాయంలో కాంగ్రెస్‌లో చేరిన ఆయన 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో తెనాలి నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు చివరి స్పీకర్‌గా పనిచేశారు. రాష్ట్ర విభజన అనంతరం తెనాలి నియోజకవర్గం నుంచి 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2018లో జనసేనలో చేరిన ఆయన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో తెనాలి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తాజాగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెనాలి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన సతీమణి డాక్టర్ మనోహరం. ఆయనకు మిథుల్ నాదెండ్ల, లలిత్ నాదెండ్ల ఇరువురు కుమారులున్నారు.

బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కారుమంచి సునీల్ సందీప్

తెనాలి నియోజకవర్గం నుంచి బిఎస్పీ తరపున పోటీచేసేందుకు స్థానిక ఐతానగర్‌కు చెందిన కారుమంచి సునీల్ సందీప్‌కు అవకాశం లభించింది. ఎటువంటి రాజకీయ అనుభవం లేనప్పటికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెనాలి అభ్యర్థిగా ఆయనను ఆపార్టీ ప్రకటించిది కూడా. సునీల్ సందీప్ వృత్తి రీత్యా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధిగా ఉన్నారు, అలాగే వీడియో గ్రాఫర్ కూడా. జాతీయ పార్టీకి తగిన రీతిలో బహజన వాదంతో ప్రచారం సాగిస్తున్నారు. 19న నామినేషన్‌కు సన్నాహాలు చేస్తున్నారు. పలు దళిత సంఘాలు అయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలుపుతున్నాయి.

ప్రయాణికులతో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కమిషనర్, ఆర్టీసీ అధికారులు

ఓటు హక్కుపై తెనాలిలో స్వీప్ అవగాహన

ప్రజాశక్తి - తెనాలి రూరల్ :మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును పరిపూర్ణంగా వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్వీప్ ఆదేశాలతో నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్న ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. సమావేశంలో కమి షనర్ ఓటు హక్కుపై ఆర్టిసి సిబ్బందికి, ప్రయాణి కులకు అవగాహన కల్పించారు. ఉద్యోగులతో పాటు తమ కుటు ంబ సభ్యులకు కూడా ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పాలని సహాయ కమిషనర్ కె అనూష అన్నారు. బ్రిటీష్ హయాంలో క్యాపిటలిస్టులు, భూయజమానులు, జమీందారులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని కానీ డాక్టర్ బిఆర్ అంబెద్కర్ ప్రతి పౌరుడు ఓటు వినియోగించుకునే విధంగా రాజ్యాంగంలో హక్కు కల్పించారని అన్నారు. ఆనంతరం ఓటు హక్కుపై మున్సిపల్ ఎసిపి ఎస్ఎల్ సుబ్బారావు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎసిపి-2 జడ్ సుధాకర్, డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎన్ఎ నాయక్, ట్రాఫిక్ సిఐ ఐజె ప్రసాద్, స్వీప్ టీమ్ ఆకుమర్తి రామచంద్రరావు, డి శ్రీనివాసరావు, వై అనుపమ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఎన్డీఏను ఓడించండి

సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ కేంద్ర ప్రధాన కార్యదర్శి జేమ్స్

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్ఎస్ఎస్ ఎజెండాతో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అంతర్జాతీయ జాతీయ పెట్టుబడిదారులకు దాసోహం అంటున్న ఫాసిస్టు బిజెపి సారథ్యంలోని ఎన్డీఏని ఓడించాలని సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పి.జె.జెమ్స్ పేర్కొన్నారు. గురువారం బ్రాడీపేట ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేమ్స్ మాట్లాడుతూ సర్వత్రా ఎన్నికల్లో భాజపా మూడో సారి అధికారంలోకి వస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దుచేసే అవకాశాలు ఉన్నాయని, దేశంలో తదుపరి ఎన్నికలు జరగని పరిస్థితి కూడా ఏర్పడవచ్చని చెప్పారు. దేశంలో కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, క్రూరమైన చట్టాలు, ప్రజా వ్యతిరేక జిఎస్‌టి పన్ను విధానాలు, కార్పోరేట్ శక్తుల అనుకూల పర్యావరణ నిబంధనలు, అదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు ఊడిగం చేసే దివాళా కోరు భాజపా విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసి ఓడించాలని కోరారు. ప్రతిపక్ష నేతల నాయకులపై ఈడి, సిబిఐ దాడులను ప్రోత్సహించటం వంటి కక్ష సాధింపు చర్యలకు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. మార్చిలో నాగపూర్‌లో జరిగిన కేంద్ర కమిటీ సమావేశంలో ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సదస్సులో బావ సారూప్యత కలిగిన అభ్యుదయ ప్రజాస్వామ్య శక్తులు వర్గాలతో కలసి తమ ఓటును వ్యూహాత్మకంగా ఉపయోగి ంచాలని ఏకగ్రీవంగా తీర్మానించా మన్నారు. విలేకరుల సమావేశంలో సిపిఐ ఎంఎల్ రెడ్‌స్టార్ పొలిట్‌బ్యూరో సభ్యులు మనవ హరిప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కొల్లిపర వెంకటేశ్వరరావు వెనిగళ్ళ పుష్పలత, జి.వెంకట్, షేక్.రఫీ పాల్గొన్నారు.

గుంటూరు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాకు వచ్చిన గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మ్రిణల్ కుమార్‌దాస్, తాడికొండ, మంగళగిరి, పొన్నూరు, తెనాలి శాసన సభ నియోజక వర్గాల వ్యయ పరిశీలకులు రాదా నాథ్ పురోహిత్, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు నియోజకవర్గాల వ్యయపరిశీలకులు ఎర్నే వినోద్‌కుమార్ చంద్రాభాన్‌ను స్థానిక రోడ్లు, భవనాల అతిథిగృహంలో కలెక్టర్, జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఎం.వేణుగో పాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా స్వాగతం పలికారు.

పరిశీలకులతో మాట్లాడుతున్న కలెక్టర్

పంట కాల్వ నుండి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు నీళ్లు



మోటార్లతో పంపింగ్

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పురపాలక సంఘంలోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత తాగునీటి పరిష్కారానికి సుమారు రూ 30 లక్షలతో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి ఏటా వేసవిలో తాగునీటి ఎద్దడి దృష్ట్యా ఇంజనీరింగ్ అధికారులు హడావిడిగా అలవల ఛానల్ నుండి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వరకు తాత్కాలికంగా అద్దె ప్రాతిపదికపై పివిసి పైపులు, విద్యుత్ మోటార్లు అమర్చి కాల్వల ద్వారా ఎస్ఎస్ ట్యాంక్ లోకి నీటిని తోడుతున్నారు. అయితే ఈ ఏడాది మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు భవిష్యత్తులో తాగునీటి కొరత, ఎద్దడి లేకుండా పంట కాలవ నుండి శాశ్వత పివిసి పైపులు నిర్మాణం, చేశారు.

మున్సిపల్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులోకి

ప్రస్తుతం వాటర్ వర్క్స్ లో ఉన్న రెండు విద్యుత్తు మోటార్లు తో పాటు మరో ఏడు అద్దే మోటార్లు ఏర్పాటు చేశారు. ఈనెల 8వ తేదీ నుండి అలవల పంట కాలువ నుండి నీటిని విద్యుత్ మోటార్ల ద్వారా ఎస్ఎస్ ట్యాంకు ను నింపుతున్నారు. ఇంకా వారం రోజులపాటు నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మున్సిపల్ అధికారులు కోరినట్లు చెప్పారు.

తొలి రోజు నామినేషన్లు నిల్

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఘట్టంలో తొలి రోజున నామినేషన్లు దాఖలు కాలేదని తెనాలి రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ తెలిపారు. ఈనెల 25 వరకు ప్రభుత్వ పని దినాలలో నామినేషన్ల స్వీకరణ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి అయిన తహసిల్దార్ కు గాని నామినేషన్లను సమర్పించవచ్చునన్నారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల భాగంగా గురువారం నుండి అభ్యర్థుల నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. పొన్నూరు అసెంబ్లీ నియో జకవర్గ తరపున గురువారం ప్రారంభమైన నామినేషన్లకు దాఖలు చేసేందుకు అభ్యర్థులు రాలేదని 88- పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ లక్ష్మి కుమారి గురువారం విలేకరులకు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్వో ఛాంబర్‌లో అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసుకోవచ్చని ఆర్ఓ వెల్లడిం చారు. కార్యక్రమంలో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని తహసి ల్దార్లు సూర్యనారాయణ సింగ్, ఈ రమాదేవి, పి రత్నం, మున్సి పల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ తో పాటు ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ ఫణి కుమార్ తదితరులు విధులు నిర్వహించారు.

గురపుడెక్కతో వడ్డిముక్కల ఛానల్

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

గ్రామాల్లోని తాగునీటి చెరువుల్లో నీరు అడుగంటడంతో ఎట్టకేలకు ఈనెల 8వ తేదీన ఇరిగేషన్ శాఖ అధికారులు పంట కాలువలకు నీటిని విడుదల చేశారు. రోజురోజుకు పెరుగుతున్న మండుటెండలకు గ్రామపంచాయతీల చెరువుల్లోని తాగునీరు ఆవిరి రూపంలో తగ్గిపోతుంది. ఇప్పటికే తాగునీటి చెరువులో నీటి పరిమాణం తగ్గిపోయి ఉన్న నీరు బురదమయంగా తయారయింది. పంట కాలువల్లో పేరుకుపోయిన తూటికాడ, గుర్రపు డెక్క, కలుపు మొక్కలు సంబంధిత అధికారులు తొలగించకపోవడంతో నీటి ప్రవాహానికి తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. గ్రామపంచాయతీలోని చెరువుల్లో నీరు తగ్గిపోవడంతో నీటితో చెరువులు నింపుకోవాలని ప్రభుత్వం పంట కాలులకు కృష్ణా బ్యారేజ్ నుండి 560 క్యూసెక్కుల నీరు విడుదల చేసింది. నీరు ఈ నెల 21వ తేదీ వరకు మాత్రమే విడుదల అవుతుందని అధికారులు తెలియజేయడంతో పంచాయతీ అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంట కాలువల్లో దట్టంగా ఉన్న గుర్రపు డెక్క, తూటి కాడతో నీటి పారుదల లేకపోవటంతో చెరువులు నీటితో నింపటం కష్టంగా మారిందని వారు వాపోతున్నారు. మండలంలోని శ్రీరంగపురం, పొన్నూరు చానల్స్, వడ్డీముక్కల, అలవల, కోమలి వంటకాలలో గుర్రపు డెక్క, తూటీకాడ విపరీతంగా పెరిగిపోవడంతో రానున్న ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పనులు చేసుకోవడం ఎలా అని రైతులు అయోమయంలో పడ్డారు. ఇరిగేషన్ అధికారులను సంప్రదించామని తూటికాడ, గురపు డెక్కను రైతులే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని చెప్పారని వాపోయారు.ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని అధికారులు తెలిపారు.

అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తాం : ధూళిపాళ్ల

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

ఓటు అనే ఆయుధంతో జగన్ పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని పొన్నూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 6వ వార్డులో ప్రచారం చేపట్టారు. వార్డుల్లో ప్రజల సమస్యలను నరేంద్ర కుమార్ అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని వార్డులోని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం వార్డులోని టిడిపి, అభిమానులు కార్యకర్తలు నరేంద్ర కుమార్‌కు ఘన స్వాగతం పలికారు.

పోస్టల్ బ్యాలెట్‌కు జిఎంసిలో హెల్ప్‌డెస్క్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా అదర్ పోలింగ్ ఆఫీసర్ (ఓపిఓ) విధులు కేటాయించబడి గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ఓటు ఉన్న వారి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని గుంటూరు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. గురువారం కమిషనర్ హెల్ప్ డెస్క్‌ని పరిశీలించి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఓటు కలిగి 2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో ఓపిఓ విధులు కేటాయించబడిన ఉద్యోగులకు జిఎంసి ప్రధాన కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్‌లో ఫారం-12 (2 కాపీలు) అందించాలని తెలిపారు. ఫారం-12తో పాటుగా ఓటర్ ఎపిక్ కార్డ్, డ్యూటీ ఆర్డర్ కాపి ఇవ్వాలన్నారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో ఉండి, ఫారం-12 అందించే వారి వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో ఏరోజుకు ఆరోజే నమోదు చేయాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా, రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలన్నారు.

హెల్ప్ డెస్క్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

రంజిత్‌కుమార్‌ను సత్కరిస్తున్న నాదెండ్ల రామారావు

కెరీర్ అవకాశాలపై చలపతిలో గెస్ట్‌లెక్చర్

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో పూర్వ విద్యార్థుల సంఘం, ఐఐపిఇసి ఆధ్వర్యంలో ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో కెరీర్ అవకాశాలను అన్వేషించటంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నాట్కో ఫార్మా లిమిటెడ్ హెచ్‌ఆర్ మేనేజర్ డాక్టర్ పి.రంజిత్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ ప్రపంచంలో అత్యంత పోటీతత్వ, డైనమిక్ రంగాల్లో ఒటన్నారు. ఇది పరిశోధన, అభివృద్ధి నుండి మార్కెటింగ్, విక్రయాల వరకూ అనేక రకాల కెరీర్ అవకాశాలను అందిస్తుందన్నారు. ప్రతిస్థాయిలో వారికి తగ్గే అవకాశాలు అందుబాటులో ఉంటాయన్నారు. మీరు ఇప్పుడే ప్రారంభించినా, సంవత్సరాల అనుభవం ఉన్నా నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఈ ఫీల్డ్‌లో అన్వేషించడానికి మీకు చాలా అవకాశాలు ఉంటాయన్నారు. ఇది పెషెంట్ కేర్, మ్యానుఫ్యాక్చరింగ్, మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో పాత్ర విస్తరణను అనుమతిస్తుందన్నారు. తాజా ఫార్మసీ గ్రాడ్యుయేట్లు స్థాపించబడిన కెరీర్ మార్గం కూడా విభిన్నంగా అన్వేషించాలన్నారు. పెరుగుతున్న అసుపత్రుల సంఖ్య, ఫార్మసిస్ట్ పాత్ర విస్తరణ నేరుగా ఫార్మసిస్ట్‌ల డిమాండ్‌ను పెంచుతుందన్నారు. కార్యక్రమం అనంతరం అతిధిని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు ఒక్కొక్క నామినేషన్

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని గుంటూరు తూర్పు, పశ్చిమ అసెంబ్లీ నియోజక వర్గాలకు మొదటి రోజు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి. పశ్చిమ నియోజకవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి కోటపాటి సురేష్ తన నామినేషన్ పత్రాలను నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మికి అందచేశారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి ఖాజా వెంకట రాఘవేంద్ర సంజీవరావు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరికి అందచేశారు. కాగా జిఎంసి పరిధిలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాలకు నామినేషన్ల స్వీకరణకు జిఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. కార్యాలయానికి వందమీటర్ల వరకూ బారికేడింగ్ ఏర్పాటు చేసి, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

నామినేషన్ పత్రాలు అందచేస్తున్న ఖాజా వెంకట రాఘవేంద్ర సంజీవరావు

నామినేషన్ ప్రతాలు ఇస్తున్న కోటపాటి సురేష్

ప్రత్తిపాడులో బిసివై పార్టీ అభ్యర్థి ఎస్ఎస్ రాణి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ప్రత్తిపాడు అసెంబ్లీ అభ్యర్థిగా బిసివై పార్టీ నుండి ఎస్ఎస్ రాణి (మహాలక్ష్మీ) నామినేషన్ దాఖలుచేశారు. నియోజకవర్గ పరిధిలోని సమస్యలు పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు.

నామినేషన్ ప్రతాలు ఇస్తున్న ఎస్ఎస్ రాణి

మంగళగిరి నియోజకవర్గంలో 14 నామినేషన్‌లు దాఖలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు నామినేషన్ల ప్రారంభరోజైన గురువారం కోలాహలంగా నామినేషన్ దాఖలు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గురువారం ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళగిరి నియోజ క వర్గం నుండి పోటీ చేసేందుకు పది మంది అభ్యర్థులు 14 నామినేషన్లు దాఖలు చేసినట్లు మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజకుమారి తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తరపున టిడిపి పార్టీ నాయకులు రెండు నామినేషన్లను దాఖలు చేశారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్, జై భీమ్ రావ్ భారత్ పార్టీ నుండి అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుండి అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు, జంజనం పద్మ లు ఒక్కొక్క నామినేషన్ సెట్ ను దాఖలు చేశారు. వీరుతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా దానబోయిన వెంకట శివాజీ మూడు సెట్లు, బండ్ల బిక్షయ్య, నైనాల లావణ్య లు ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీ నుండి నామినేషన్ వేసేందుకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా ర్యాలీగా తరలి వచ్చారు. అదే విధంగా బీసీవై పార్టీ నుండి బోడె రామ చంద్ర యాదవ్ ఆ పార్టీ నాయకులు కార్యకర్తల తో ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఏ ఆర్ ఎస్ పార్టీ నుండి అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు, నగరంలో ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేసేందుకు తరలివచ్చారు. నవరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ జై భీమ్ రావ్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కార్యకర్తల అభిమానులతో తరలివచ్చారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ రోజైన ప్రధాన పార్టీలతో పాటు స్వతం అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేయడానికి రావడంతో మంగళగిరి నగరం అంతా ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలతో కోలా హాలంగా మారింది.

నారా లోకేష్ తరపున నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని కార్పొరేషన్ కార్యాలయంలో యువనేత నారా లోకేష్ తరపున కూటమి నేతలు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజకుమారికు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు. టీడీపీ సమన్వయ కర్త నందం అబద్దయ్య, జనసేన సమన్వయ కర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ నేతత్వంలో నామినేషన్ దాఖలు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు దాఖలు చేశారు. పాత మంగళగిరి సీతారామ కోవెల నుండి భారీ ప్రదర్శనతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించి, కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల ఎంటిఎంసి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కార్యక్రమంలో పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, తోట పార్థసారధి, ఆరుద్ర భూలక్ష్మీ, ఆకుల జయసత్య, బొంతు సాంబిరెడ్డి, ఇబ్రహీం, విజయ్ కుమార్, చాగంటి పూర్ణ, జ్యోతిబసు, సంకా బాలాజీ గుప్తా, మైనర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ తరపున నామినేషన్ దాఖలు చేసిన నాయకులు

27న గుంటూరుకు రానున్న ముఖేష్ కుమార్ మీనా

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల నేపథ్యంలో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువ ఓటర్లను చైతన్యపరిచేందుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్‌మీనా ఈనెల 27వ తేదీ ఉదయం 7 గంటలకు బందావన్ గార్డెన్స్ నుండి స్థానిక బ్రాడీపేట అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు జరిగే యూత్ ర్యాలీలో పాల్గొని సందేశం ఇస్తారని 'లెట్స్ ఓట్' స్వచ్ఛంద సంస్థ బాధ్యులలో ఒకరైన సి.ఎస్. నాయుడు పేర్కొన్నారు. గురువారం 'లెట్స్ ఓట్' సంస్థ సభ్యులు స్థానిక బందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వాకింగ్ ట్రాక్‌వద్ద ప్లేకార్డ్స్ పట్టుకొని, కరపత్రాలను పంచుతూ, చైతన్య గీతాలు ఆలపిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఎస్ నాయుడు మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్ గత పది సంవత్సరాలుగా జాతీయ స్థాయితో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజాస్వామ్యం మనుగడలో ఓటర్ ప్రాధాన్యతను తెలియజేస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేస్తుందన్నారు. విశ్రాంత బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు బుల్లికుమార్, జీవిత బీమా సంస్థ యూనియన్ నాయకులు సీతా రమేష్, ప్రొఫెసర్ ఎం.మాలకొండయ్య, జిల్లా చాప్టర్ కన్వీనర్ టి.బాలాజీశ్రీనివాస్, ప్రొఫెసర్ శివాజీ, లక్ష్మీనారాయణరెడ్డి, తేజో కృష్ణ, ఇందిరా, పద్మజ, వేణుశ్రీ, హేమలత, వైష్ణవి పాల్గొన్నారు.

ప్లకార్డులు పట్టుకొని చైతన్యపరుస్తున్న సంస్థ సభ్యులు

ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

మంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

టిడిపి అధికారంలో ఉండగా ఎన్ని దౌర్జన్యాలు చేసిందో, ఎన్ని అక్రమాలకు పాల్పడిందో ప్రజలందరికీ తెలుసని మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 18, 52 డివిజన్లలో గురువారం మంత్రి గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో రూ. 2.50 లక్షల కోట్ల నిధులు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ అయ్యాయని తెలిపారు. రూ. లక్ష కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు ఆచరణ రూపం దాల్చాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో వరుసగా రాష్ట్రం నంబర్ వన్‌లో నిలుస్తోందని, ఈవిషయం కేంద్ర ప్రభుత్వ నివేదికలో స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయని వివరించారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, నిన్నటి దాకా సంక్షేమం చేస్తే శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలులో ఉన్న నవరత్నాలను కొనసాగిస్తూనే కొత్తగా ఆరు పథకాలు అమలు చేస్తామని చెబుతున్నారని పేర్కొన్నారు. వారి మాటల్లోనే మోసం స్పష్టంగా తెలుస్తోందన్నారు. గుంటూరు పశ్చిమ నుంచి తనను గెలిపిస్తే గుంటూరు వెస్ట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. 20వ డివిజన్‌లోని నల్లచెరువు 17, 18, 19, 20 వ లైన్లల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ముస్లిం మహిళలు మంత్రి రజినికి ఎదురేగి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు అందిస్తున్న పిరమిడ్ పార్టీ అభ్యర్థి

గుంటూరు పార్లమెంట్‌కు ఐదు నామినేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పార్లమెంట్ నియోజ కవర్గానికి కలెక్టరేట్ ప్రాంగణ ంలోని కలెక్టర్ చాంబర్‌లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ యం.వేణుగో పాల్‌రెడ్డి పార్లమెంట్ అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించారు. తొలి రోజు ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. పిరమిడ్ పార్టీ అఫ్ ఇండియా అభ్యర్థి అంబటి చలమయ్య, ఇండిపెండెంట్ అభ్యర్థులు దండెం రత్నం, ఆదిపూడి గాయత్రి, అక్కిశెట్టి శ్రీకృష్ణ, షేక్.అస్లాం అక్తర్ నామినేషన్లు దాఖలు చేశారు.